నిర్మాణ పనులు పూర్తి చేయాలి

- నారాయణపేట కలెక్టర్ సిక్తాపట్నాయక్

నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

నారాయణపేట టౌన్, జూన్ 18 : సమీకృత కలెక్టర్ కార్యాలయం నిర్మాణ పనులు త్వరితగతి తిరు పూర్తి చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. బుధవారం సింగారం చౌరస్తా సమీపంలో నిర్మిస్తున్న సమీకృత కలెక్టర్ కార్యాలయ పనులను పర్య వేక్షించారు. ఈ సందర్భంగా గడులు, వాటిలో కొనసాగుతున్న పనులు ఎప్పటిలోగా పూర్తవుతాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు.

సమస్యల సాధనలో ముందుంటాం

నారాయణపేట రూరల్, జూన్ 18 : విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో పెద్దన్న పాత్ర పోషిస్తున్నది పీఆర్ టీయూటీఎస్ అని ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో సంఘం జిల్లాశాఖ ఆధ్వర్యంలో ప్రతిభ అవార్డుల ప్రధా నోత్సవ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో కలెక్టర్ సిక్తాపట్నాయక్, సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మన్, దామోదర్ రెడ్డి, డీఈవో గోవిందరాజులు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జనార్దన్ రెడ్డి, వెంక టిరెడ్డి, జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో వేగం పెంచాలి

నారాయణపేట టౌన్, జూన్ 18 : జిల్లాలో కొనసాగుతున్న ఉపాధి పనుల్లో వేగం పెంచాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశించారు. బుధవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకునేలా క్షేత్ర స్థాయిలో లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. వన మహోత్సవంలో జిల్లాకు ఇచ్చిన లక్ష్యం మేరకు వందశాతం మొక్కలు నాటేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. స్వయం సహాయక సంఘాలకు ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేసేలా ఏపీఎంలు పర్యవేక్షణ చేయాలన్నారు. కార్యదర్శులు పారిశుద్ధ్య పనులపై దృష్టి పెట్టాలన్నారు. సమావేశంలో జెడ్పీ సీఈవో శైలేశ్‌కుమార్, డీఎస్పీ లింగయ్య, డీఆర్డీవో మొగులప్ప, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరించుకోవాలి

- మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి

నవాబుపేట: పోమాల్‌లో విద్యార్థుల దుస్తులను పరిశీలిస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి

దేవరకద్ర, జూన్ 18 : భూ సమస్యల పరిష్కార కోసమే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని, రైతులు ఏమైన భూ సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. బుధవారం దేవరకద్ర పట్టణంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్నారు. రైతులు భూ సమస్యలపై దరఖాస్తులు తీసుకొస్తే అధికారులు పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. కార్యక్రమంలో తాసీల్దార్ కృష్ణయ్య, డీటీ దీపిక, ఆర్ఐ శరత్‌నాయక్, హెచ్ఎం ఆంజనేయులు ఉన్నారు.

భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

నవాబ్‌పేట, జూన్ 18 : గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. మండలంలోని కొల్లూరు గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సుకు బుధవారం కలెక్టర్ విజయేందిర బోయి హాజరై స్థానిక రైతులు, అధికారులతో మాట్లాడారు. రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ఎలాంటి భూ సమస్యలు ఉన్నా.. రైతులు రెవెన్యూ సదస్సు లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అలాగే మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పోమాల ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో జయరామ్ నాయక్, ఎంఈవో నాగ్యానాయక్, డీటీ సువర్ణ, ఎంపీవో భద్రూనాయక్, ఆర్ఐ రామాంజనేయులు, గాయత్రి, మార్కెట్ వైస్‌చైర్మన్ తుల్సీరామ్‌నాయక్, పాల్గొన్నారు.

వసతి గృహాలు పరిశుభ్రంగా ఉంచాలి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జూన్ 18: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల విద్యాలయాలు, సంక్షేమ వసతి గృహాలు, కేజీబీవీల్లో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ విజయేందిరబోయి సూచించారు. బుధవారం రాత్రి కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రంగా ఉంచడంతో పాటు విద్యార్థిని, విద్యార్థులు చదువుకునేందుకు అనువైన మౌళిక వసతులు కల్పించాలని ఆదేశించారు. అనంతరం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో రూపొందించిన ప్రవేశాలు ప్రారంభం అనే బ్రోచర్లు, పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, డీఈవో ప్రవీణ్‌కుమార్, డీఆర్‌డీవో నర్సింహులు, మైనారిటీ సంక్షేమశాఖ అధికారి శంకరాచారి, బీసీ అభివృద్ధి అధికారిణి ఇందిర, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్, ఎస్సీ అభివృద్ధి అధికారిణి డి.సునీత, సీఎంవో బాలు యాదవ్ పాల్గొన్నారు.

దవాఖానకు పనులను పరిశీలిస్తున్న మంత్రి

దవాఖాన నిర్మాణం వేగవంతం చేయాలి

- మంత్రి వాకిటి శ్రీహరి

మక్తల్, జూన్ 18 : మక్తల్ మున్సిపాలిటీలో నిర్మాణంలో ఉన్న 150 పడకల దవాఖాన నిర్మాణాన్ని నాణ్యతతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం పట్టణ సమీపంలో నిర్మాణంలో ఉన్న 150 పడకల దవాఖాన నిర్మాణ పనులను మంత్రి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా రూ.55కోట్లతో నిర్మిస్తున్న దవాఖాన నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. త్వరలోనే మక్తల్‌లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను ప్రారంభిం చనున్నట్లు తెలిపారు. మంత్రి వెంట తాసీల్దార్ సతీష్‌కుమార్, పంచాయతీరాజ్ అధికారులు ఉన్నారు.

రైతుబంధు అందరిఖాతాలో జమచేయాలి

మహ్మదాబాద్, జూన్ 18 : రైతు బంధు డబ్బులు కొందరికి మాత్రమే వస్తున్నాయని అందరిఖాతాలో జమచేయాలని బుధవారం గాధిర్యాల్ రైతులు తాసీల్దార్, మండల వ్యవసాయ అధికారికి వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో మాజీసర్పంచ్ వెంకటరాంరెడ్డి, శంకరయ్య, హన్మయ్య, కిష్టయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతుభరోసాకు దరఖాస్తులు చేసుకోవాలి

భూత్పూర్,జూన్ 18 : కొత్తగా పాస్‌బుక్ ఈ నెల 5వ తేదీలోగా తీసుకున్న రైతులు 20వ తేదీలోగా రైతు వేదికలో ఏఈవోల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ప్రకటనలో తెలిపారు. ఈ రెండు, రోజుల్లో అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు కార్మికుల ధర్నా

నారాయణపేట, జూన్ 18 : మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు బాలమణి, వెంకటమ్మ అన్నారు. బుధవారం డీఈవో కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. నేడు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని బంద్ చేస్తూ డీఈవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని తెలిపారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ఊట్కూర్, జూన్ 18 : సీజనల్ వ్యాధులపై వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో ధనుంజయగౌడ్ అన్నారు. బుధవారం ఊట్కూర్ ప్రభుత్వ దవాఖాన లో స్టాఫ్ డయేరియా క్యాంపెయిన్‌లో భాగంగా డాక్టర్ సంతోషి అధ్యక్షతన టాస్క్‌ఫోర్స్ సమావేశానికి ఎంపీడీవో హాజరై మాట్లాడారు.కార్యక్రమంలో ఎంపీవో రాజు, ఎంఈవో మాధవి, ఐసీడీఎస్ సూపర్ వైజర్ రాజేశ్వరి పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి

మక్తల్, జూన్ 18 : వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు నిబంధనలు పాటించాలని ఎస్సై భాగ్యల క్ష్మిరెడ్డి సూచించారు. మక్తల్‌లో జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేసి వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాల గురించి ఎస్సై అవగాహన కల్పించారు. పెండింగ్ చలాన్లు చెల్లించాలన్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించని వారిపై 18కేసులు నమోదుచేసి రూ.7,545ల జరిమానా విధించారన్నారు.

పర్యావరణ పరిశుభ్రత మనందరి బాధ్యత

- మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత

ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, అధికారులు

జడ్చర్ల, జూన్ 18 : పర్యావరణ పరిశుభ్రతను ప్రతిఒక్కరూ పాటించాలని, మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత పట్టణ ప్రజలకు సూచించారు. బుధవారం జడ్చర్ల మున్సిపాలిటీలోని 24వ వార్డులోని పద్మావతీకాలనీ, రంగరావు తోట తదితర ప్రాంతాల్లో అభివృద్ధికి మలుపు అనే నినాదంతో వందరోజుల ప్రణాళికలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా డ్రైనేజీలు పరిశీలించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కొట్లే కార్య క్రమంలో కమిషనర్ లక్ష్మారెడ్డి, వార్డు ఆఫీసర్ రమేశ్ ఉన్నారు.

పాలమూరు బయోసైన్స్‌పై కేసు నమోదు

భూత్పూర్, జూన్ 18 : మండలంలోని కరివెన గ్రామ శివారులోని ప్రభుత్వ పాలమూరు బయోసైన్స్‌లో జంతువులను హింసిస్తున్న పెటా ఇండియా సంస్థ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. పాలమూరు బయోసైన్సెస్ లేబరేటరీలో పెస్టిసైడ్స్, జంతువులపై పరీక్షలు నిర్వహిస్తున్నట్లు, వైద్యపరికరాల పనితీరును అశాస్త్రీయంగా పరిశోధనలు చేస్తున్నారని పెటా ఇండియా శాస్త్రవేత్త రీసెర్చ్ పాలసీ అడ్వైజర్ డాక్టర్ అంజనా అగర్వాల్ పేర్కొన్నట్లు తెలిపారు. పెంటాఇండియా సంస్థ ఫిర్యాదు మేరకు కేసు నమోదైనట్లు ఎస్సై తెలిపారు.

మున్సిపల్ మాజీ చైర్మన్‌కు మాతృవియోగం

భూత్పూర్, జూన్ 18 : మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ మాతృమూర్తి సత్తూర్ కమలమ్మ(85)గత కొంతకాలంగా అనారోగ్యంతో జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్సపొందుతూ బుధవారం సాయంత్రం మృతి చెందింది. ఆమె మృతికి పలువురు బీఆర్ఎస్ పార్టీతో పాటు వివిధ రాజకీయ నాయకులు నివాళులర్పించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

ట్రాలీని ఢీకొట్టిన కారు .. తప్పిన ప్రమాదం

మక్తల్, జూన్ 18 : మక్తల్‌లోని జాతీయ రహదారి-167లో ట్రాక్టర్ ట్రాలీలు తయారు చేసే యజమానులు ట్రాలీని రోడ్డు పక్కన నిలిపి ఉంచారు. బుధవారం రాత్రి మక్తల్‌కు చెందిన వ్యక్తి కారులో వెళ్తూ ట్రాక్టర్ ట్రాలీని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం ధ్వంసం కాగా, ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు.

తాటికొండలో వరి విత్తనాల పట్టివేత

భూత్పూర్, జూన్ 18 : మండలంలోని తాటికొండ గ్రామంలో ఎలాంటి బిల్లులు లేకుండా వరి విత్తనాలను విక్రయిస్తున్న డీసీఎంను, 250 ప్యాకెట్ల వరి విత్తనాలను పట్టుకున్నట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.

గ్రామంలో విత్తనాలను రైతులు విత్తనాల విక్రయిస్తుండం చట్టరిత్యా నేరమని ఏవో మురళీధర్ విచారణ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. కరీంనగర్ నుంచి గద్వాలకు వెళ్తుండగా మార్గమధ్యలో తాటికొండకు వెళ్లడం వలన పట్టుకొని డీసీఎంను, విత్తనాల ప్యాకెట్లను సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

మెళకువలతో క్రీడల్లో రాణించాలి

మక్తల్‌లో మండలస్థాయి స్పోర్ట్స్ ఎంపిక ప్రారంభిస్తున్న దృశ్యం

- డీవైఎస్‌వో వెంకటేశ్ శెట్టి

మక్తల్, జూన్ 18 : క్రీడల్లో మెళకువలు నేర్చుకొని రాణించాలని డీవైఎస్‌వో వెంకటేశ్‌శెట్టి సూచించారు. బుధవారం స్కైకింగ్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలం పర్యవేక్షణలో స్పోర్ట్స్‌స్కూల్ 4వతరగతిలో ప్రవేశాలకు ఎంపికలను ప్రారంభించారు. డీవైఎస్‌వోతోపాటు ఎంఈవో అనిత్‌రెడ్డి హాజరయ్యారు. మండలంలోని 30మంది విద్యార్థులు హాజరుకాగా, మండల స్థాయిలో ఎంపికైన బాలబాలికలను ఈనెల 26న మహబూబ్‌నగర్‌లో జరిగే జిల్లా స్థాయి ఎంపికలకు పంపడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పీడీలు రూప, విష్ణువర్ధన్ రెడ్డి రాజేశ్వరి, పరం జ్యోతి, ఈశ్వర్, పీఈటీలు రమేశ్‌కుమార్, దామోదర్, దీప, లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

ప్రభుత్వ కళాశాలల్లో మెరుగైన విద్య

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జూన్ 18 : ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మెరుగైన విద్య అందుతుందని.. తల్లిదండ్రులు వారి పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వ కళాశాలల్లో చేర్పించాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ బాలుర కళాశాల ప్రవేశాలపై రూపొందించిన కరపత్రాలు, బ్రోచర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అనుభవజ్ఞులైన అధ్యాపకులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. విద్యార్థులకు చదువుతో పాటు కల్చరల్, స్పోర్ట్స్ కార్య క్రమాలకు శిక్షణ ఇచ్చి ఉన్నతంగా తీర్చిదిద్దుతారన్నారు. ఎప్‌సెట్‌లో లక్ష్యాంకు వరకు ఇంజినీరింగ్ కళాశాలలో అడ్మిషన్ లభిస్తుందని పేర్కొన్నారు.

బిల్లులు సకాలంలో చెల్లిస్తాం

- ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

మంజూరు పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

మూసాపేట, జూన్ 18 : ఇందిర్మమ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు త్వరగా నిర్మాణాలు చేపడితే సకాలంలో బిల్లులు చెల్లిస్తామని ఎమ్మెల్యే మధు సూదన్ రెడ్డి సూచించారు. రైతు వేదికలో బుధవారం మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గానికి 3,500 ఇల్లు మంజూరైనట్లు తెలిపారు. అందుకు సంబంధించిన లబ్ధిదారులకు పత్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఆకాశ దీపాలను ప్రారంభించారు. కార్యక్రమంలో తాసీల్దార్ రాజు, ఎంపీడీవో కృష్ణయ్య, ఎంపీవో అనురాధ, మండల పార్టీ అధ్యక్షుడు శెట్టి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Mahabubnagar కి చెందిన Hafeez Mohammed Iliyas S/o Mohammed Jahangeer, aged 54 years, Occ: Pvt. Teacher R/o H.No.3-3-45/1, Madina Masjid, Mahabubnagar **Applicant / Borrower/ Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇల్లీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇల్లీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (7) రోజుల లోపల తెలియజేయ గలరు. లేని పక్షంలో ఇల్లీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel of residential house bearing No.3-3-5/8 and along with open place, an extent of 135 Sq.yards, RCC roof ground floor 952.78 Sq.fts., 1st floor RCC 434.43Sq.fts., AC sheets 134.43 sq.fts., situated within the limits of Madina Masjid, Mahabubnagar Dist., **Bounded by: East:** Common wall H.No.3-3-5/6, **West:** 12 ft Road, **North:** 3 ft Sheri, **South:** Road.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

నారాయణపేట, జూన్ 18 : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని సేవా భారతి ప్రతినిధి మదన్‌మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని సిటిజన్‌క్లబ్ ఆవరణలో యోగా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈనెల 21న అభినందన్ గార్డెన్‌లో పతాంజలి యోగాసమితి, భారత్ స్వాభిమాన్ ట్రస్ట్, సేవాభారతి, ఆయూష్ వైద్యవిభాగం ఆధ్వర్యంలోయోగా కార్యక్రమాలను నిర్వహిస్తాకున్నారు. కార్య క్రమంలో రాజేందర్ లాహోటి పాల్గొన్నారు.

పాలమూరులో..

పాలమూరు, జూన్ 18 : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని హిందూ ధర్మ ప్రచార పరిషత్ టీటీడీ ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఐదు కేంద్రాల్లో యోగా కార్య క్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకుడు రామాచార్యులు తెలిపారు. కార్యక్రమంలో యోగా బోధకులతో విద్యార్థులకు, భక్తులకు యోగా అభ్యాసాన్ని సూచిస్తారన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Mohammadabad Village కి చెందిన Beejan Bee W/o Mohammed Gouse, aged 70 years, Occ: House wife R/o H.No.7-92/1, Mohammadabad Village & Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower/ Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇల్లీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇల్లీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (7) రోజుల లోపల తెలియజేయ గలరు. లేని పక్షంలో ఇల్లీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel of residential house on extent of 175 Sq.yards, in Sy.No.396, situated within the limits of Mohammadabad Village & Mandal, Mahabubnagar Dist., **Bounded by: East:** Plot of Bichapu Satyamma, **West:** Plot of Raheem, **North:** House of Ghouse, **South:** 12ft. Road.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Polepally Village కి చెందిన D. Shravan Kumar S/o D.Praveen Kumar, aged 37 years, Occ: Business, R/o H.No.4-54/1, Polepally Village, Jadcherla Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower/ Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇల్లీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇల్లీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (7) రోజుల లోపల తెలియజేయ గలరు. లేని పక్షంలో ఇల్లీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel of residential house bearing No.1-80, an extent of 158.09 Sq.yards, RCC roof ground floor plinth area 1015 Sq.fts., 1st floor 757 Sq.fts., total 1772 sq.fts., block No.1, situated within the limits of Bhoothpur Village & Mandal, Mahabubnagar Dist., **Bounded by: East:** GP Road, **West:** House of Khaja and Anjaneyulu, **North:** House of S. Manemma W/o Sreenaiah, **South:** G.P.Road.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

ఆపరేషన్ సేవలు షురూ..

నారాయణపేట టౌన్, జూన్ 18 : గత కొన్ని రోజుల క్రితం అప్పక్‌పల్లి వద్ద ఉన్న మెడికల్ కళాశాలలోకి మార్చిన ప్రభుత్వ జనరల్ దవాఖానలో అన్నిరకాలా అత్యవసర ఆపరేషన్లు చేస్తున్నట్లు దవాఖాన సూపరింటెండెంట్ రాంకిషన్ బుధవారం ప్రకటనలో తెలిపారు.

26న జాబ్‌మేళా

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జూన్ 18 : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జూనియర్ కళాశాలలో ఆవరణలోని ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఈ నెల 26వ తేదీన నిర్వహించనున్నట్లు మహబూబ్‌నగర్ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహులు బుధవారం తెలిపారు. మూడేండ్లుగా ఒకేషనల్ కోర్సుల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అప్రెంటీస్ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మహిళ ఆత్మహత్య

భూత్పూర్, జూన్ 18 : మండలంలోని కొర్లాంపుతండాలో కుటుంబ కలహాలతో ఉరేసుకొని బుజ్జిబాయి(38) మంగళవారం మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకున్నది. ఎస్సై చంద్రశేఖర్ వివరాలు తెలుపుతూ.. మృతురాలి భర్త కాట్రావత్ రవినాయక్ మద్యానికి బానిసై తరుచుగొడవ పడేవాడు. మంగళవారం ఉదయం గొడవపడి ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నదన్నారు. మృతురాలికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసున మోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

ధన్వాడ, జూన్ 18 : మండలంలోని గోటూరులో దాసరి కృష్ణయ్య చుట్టుపక్కల ఇండ్లనుంచి పీడీఎస్ బియ్యాన్ని సేకరించి రాజశేఖర్, రచిత ఇంట్లో అక్రమంగా నిల్వ చేశాడు. 12 క్వింటాళ్ల 80 కిలోలు బియ్యం నిల్వఉండగా, పోలీసులు తనిఖీలు చేసి పట్టుకున్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

నవాబ్‌పేట, జూన్ 18 : మండలంలోని కూచూర్, ఇప్పటూల్ సబ్‌స్టేషన్ల పరిధిలోని లైన్ల మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, 3గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. అలాగే లోకిరేవు సబ్‌స్టేషన్ పరిధిలోని ఉదయం10 నుంచి మధ్యాహ్నం 2గంటలవరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వివరించారు.

క్రీడల్లో రాణించాలి

నారాయణపేట, జూన్ 18 : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని డీఈవో గోవిందరాజులు అన్నారు. బుధవారం పట్టణంలోని మినీ స్టేడియంలో ప్రభుత్వ క్రీడాపాఠశాలల్లో నాల్గో తరగతిలో ప్రవేశాల కోసం మండల స్థాయి విద్యార్థుల ఎంపికలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై డీఈవో జెండా ఊపి క్రీడలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఈవో బాలాజీ పాల్గొన్నారు.

జెండా ఊపి క్రీడలను ప్రారంభిస్తున్న డీఈవో

పోలీసు బందోబస్తు మధ్య లిఫ్ట్ ప్రెసిడెంట్ ఎన్నిక

పోలీసు బందోబస్తు మధ్య లిఫ్ట్ ప్రెసిడెంట్‌ను ఎంపిక చేస్తున్న దృశ్యం

మాగనూరు, జూన్ 18 : పోలీసు బందోబస్తు మధ్య లిఫ్ట్ ప్రెసిడెంట్ ఎన్నికను మాగనూరు మండలం కొల్పూర్‌లో బుధవారం నిర్వహించారు. కృష్ణానది పరివాహక ప్రాంతమైన మాగనూరు మండలం కొల్పూరులో ముడుమాల్ ఎత్తి పోతల పథకం-బీ లిఫ్ట్‌ను ఇరిగేషన్ అధికారులు ఫార్మర్ అసోసియేషన్‌కి అప